www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం
## జిల్లా అనుబంధం

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

Volume : 13 | Issue : 324 | Rangareddy | Editor : Yela Purushothom | 11,Wednesday,February,2026 | Pages : 4+ | Price : 3/-

## జిల్లా నూతన ఏఎమ్ఓను సన్మానించిన టీచర్స్ జెఏసి నాయకులు



నాగర్ కర్నూల్ జిల్లా ఫిబ్రవరి 10 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) జిల్లా విద్యాశాఖ లో సెక్టోరియల్ అధికారి(ఏఎంఓ )గా బాధ్యతలు స్వీకరించిన బి.కిరణ్ కుమార్ ని నాగర్ కర్నూల్ జిల్లా టీచర్స్ జెఏసి నాయకులు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ నాగేందర్, టీచర్స్ జె ఏ సి చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, జనరల్ సెక్రటరీ శ్రీధర్ శర్మ, ఆర్గనైజింగ్ కన్వీనర్ విజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ మురళి, ఇతర జె ఏ సి నాయకులు, సెక్టోరియల్ అధికారులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ ఆదర్శ మారుతీ సర్వీసింగ్ సెంటర్‌లో భారీ అగ్నిప్రమాదం

- అగ్నికి ఆహుతి అయిన రెండు కార్లు
- లక్షల్లో ఆస్తి నష్టం
- ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పి వేసిన ఫైర్ సిబ్బంది
- ఓల్డ్ స్క్రాప్ గోదాంలో మంటలు చెలరేగడంతో ప్రమాదం
- ఉప్పర్ పల్లి లో ఘటన










రాజేంద్రనగర్, ఫిబ్రవరి 10(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ పరిధిలోని ఉప్పర్ పల్లి ఆదర్శ మారుతీ కారు సర్వీసింగ్ సెంటర్ లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో రెండు కార్లు అగ్నికి ఆహుతి కాగా.... షోరూం కాలి బూడిద కావడంతో భారీగా ఆస్తి నష్టం సంభవించింది. ఈ ఘటన ఉప్పర్ పల్లి లోని ఆదర్శ మారుతీ సుజుకీ కారు సర్వీసింగ్ సెంటర్ లో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక పోలీసుల కథనం ప్రకారం.... రాజేంద్రనగర్ పరిధిలోని ఉప్పరపల్లి వద్ద గల ఆదర్శ మారుతీ సుజుకీ సర్వీసింగ్ సెంటర్ లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. షోరూం పక్కనే ఉన్న స్క్రాప్ గోదాంలో నిల్వంచిన ప్లాస్టిక్ వ్యర్థాల తో అగ్నిప్రమాదం చోటు చేసుకున్నట్లుగా పోలీసులు భావిస్తున్నారు. ఈ ప్రమాదంతో పక్కనే ఉన్న ఆదర్శ మారుతీ సుజుకీ కారు సర్వీసింగ్ సెంటర్ లోకి మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో రెండు కార్లు అగ్నికి ఆహుతి కాగా.... మంటల దాటికి సర్వీసింగ్ సెంటర్ కార్యాలయం లోని ఫర్నిచర్ ఇతర వస్తువులు కాలి బూడిద అయ్యాయి. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అగ్నిమాపక సిబ్బందిని రప్పించి మంటలు ఆర్పి వేయించారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించక పోయినప్పటికీ భారీగా ఆస్తి నష్టం సంభవించినట్టుగా పోలీసులు భావిస్తున్నారు. పక్కనే ఉన్న ఓల్డ్ స్క్రాప్ గోదాం వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. భారీ అగ్ని ప్రమాదం నేపథ్యంలో దట్టమైన పొగలు వ్యాపించడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.ఆదర్శ మారుతీ సుజుకీ సర్వీసింగ్ సెంటర్ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజేంద్రనగర్ పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి అపదలో అండగా నిలిచి ఆదుకున్న కాంగ్రెస్ పార్టీ కొల్లాపూర్ యువ నాయకుడు జూపల్లి అరుణ్



కొల్లాపూర్ ఫిబ్రవరి 10 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పాన్ గల్ మండలం గోపాలపురం గ్రామంలో ఆపదలో ఉన్న కుటుంబానికి జూపల్లి అరుణ్ అండగా నిలిచారు. నాయకులు సురభి పుల్లారావు సర్పంచ్ అక్కల రాజేందర్ గౌడ్, ఉప సర్పంచ్ జింకల బాలకృష్ణ ముదిరాజ్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి జూపల్లి అరుణ్ పంపిన 30000/- రూపాయలు అమౌంట్ మరియు 50 కిలోల ల సోనమసూరి బియ్యంను, కీ. శే. గంధం బాలమశన్న పెద్ద కుమారుడు గంధం బాలరాజుకి అందజేశారు. సహాయం అందుకున్న కుటుంబ సభ్యులు జూపల్లి అరుణ్ కి మంత్రి జూపల్లి కృష్ణారావుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జూపల్లి అరుణ్ పంపిననగదు మరియు బియ్యం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో పాన్ గల్ మండల సీనియర్ నాయకులు సురభి పుల్లారావు, గోపాలపురం గ్రామ సర్పంచ్ అక్కల రాజేందర్ గౌడ్, ఉప సర్పంచ్ జింకల బాలకృష్ణ ముదిరాజ్ గంధం కృష్ణ, గంధం బలరామ్, ఎండి శాలిమియా కావలి సురేష్ కుమార్ యాదవ్, వంగలి వెంకటేష్, గంధం సాయిలు, దాశరాజుల నిరంజన్, గంధం లక్ష్మయ్య, వంగలి రమేష్, వంగలి వెంకటమ్మ, గంధం వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సన్ సిటీ వద్ద వైన్ షాప్‌కు కన్నం వేసిన దొంగలు

- మద్యం బాటిల్లతోపాటు నగదు చోరీ
- వైన్స్ పై భాగంలో ఉన్న రేకులకు కన్నం వేసి చోరీకి పాల్పడ్డ దుండగులు
- సన్ సిటీ లోని ఎస్ఎన్ఎల్ఎస్ వైన్ షాపులో ఘటన






రాజేంద్రనగర్, ఫిబ్రవరి 10(నగరనిజం ప్రతినిధి):హైదరాబాద్ శివారు నార్సింగి పరిధిలోని సన్ సిటీ వద్ద దొంగలు బీభత్సం సృష్టించారు. అర్ధరాత్రి వైన్ షాప్ లోకి చొరబడ్డ దొంగలు.... అందిన కాడికి మద్యం బాటిళ్ల తో పాటు నగదును దోచుకొని పారిపోయారు. సంచలనం సృష్టించిన ఈ ఘటన సన్ సిటీ సమీపంలోని ఎస్.ఎన్.ఎల్.ఎస్ వైన్ షాపులో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. నార్సింగి పోలీసుల కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధి లోని సన్ సిటీ వద్ద గల ఎస్.ఎన్.ఎల్.ఎస్ వైన్ షాప్ కు కన్నం వేశారు. అర్ధరాత్రి వైన్ షాప్ పై భాగంలో ఉన్న రేకులను తొలగించి లోనికి ప్రవేశించిన దుండగులు.... కౌంటర్ లో లభించిన నగదు తో పాటు మద్యం బాటిల్లను దోచుకొని పారిపోయారు. మంగళవారం ఉదయం వైన్ షాప్ కు చేరుకున్న సిబ్బంది.... చోరీ జరిగిన విషయాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే రంగంలోకి దిగిన నార్సింగి పోలీసులు... క్లూస్ టీం బృందాలను రంగంలోకి దింపి ఆధారాలు సేకరించారు. ఈ మేరకు సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. మద్యం దుకాణం యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.







## మదనపల్లిలో వ్యక్తి అదృశ్యం

- శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు
- మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 10(నగరనిజం ప్రతినిధి):ఫ్యూచర్ సిటీ శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదనపల్లిలో ఓ వ్యక్తి అదృశ్యం మిస్టరీగా మారింది. కుటుంబ సభ్యులతో గొడవపడి బయటకు వెళ్లిన రాజు (40) అనే వ్యక్తి రెండు రోజులైనా తిరిగి ఇంటికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మదనపల్లి లో నివాసముంటున్న రాజు (40) అనే వ్యక్తి ఫిబ్రవరి 8వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు కుటుంబ సభ్యులతో గొడవపడి బయటకు వెళ్లిపోయాడు. రోజు కూలీగా జీవనం సాగించే రాజుకు మతిస్థిమితం లేకపోవడంతో ఎక్కడికి వెళ్లాడు అన్నది అంత చిక్కడం లేదు. అయితే రెండు రోజులైనా రాజు ఇంటికి చేరుకోకపోవడంతో రాజు సోదరి సంతుల లక్ష్మి మంగళవారం నాడు శంషాబాద్ రూరల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. రాజు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు. 5.5 అడుగుల ఎత్తు ఉండే రాజు చామన చాయ రంగు కలిగి ఉంటాడని సిఐ వివరించారు. రాజు ఇంటి నుండి బయటకు వెళ్లిన సమయంలో ఒంటిపై బ్రింజాల్ కలర్ షర్టు, బ్లాక్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నట్లు, తెలుగు భాష మాట్లాడుతాడని ఆయన వెల్లడించారు. రాజు గురించి ఎవరికైనా ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే శంషాబాద్ పోలీసులకు తెలియజేయాలని సీఐ నరేందర్ రెడ్డి సూచించారు.

# నేడు మున్సిపల్ ఎన్నికలకు పటిష్టమైన భారీ పోలీసు భద్రత

- ప్రశాంత ఎన్నికల కోసం 1000 మంది పోలీసులకు కట్టుదిట్టమైన భారీ భద్రత ఏర్పాట్లు
- జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ఐపీఎస్



వనపర్తి జిల్లా: నగర నిజం ఫిబ్రవరి 11 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు ) జిల్లాలోని 5-మున్సిపాలిటీలలో ఎన్నికలు జరగనున్నాయని, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అత్యంత పటిష్టమైన భద్రత ప్రణాళికను అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ తెలిపారు. వనపర్తి అదనపు ఎస్పీ, డిస్పీలు ప్రత్యేక పోలీసు బృందాలు అప్రమత్తంగా పనిచేస్తున్నాయని. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛయుత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని, ఆయా మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయడం జరుగుతుంది ఆమె అన్నారు. 5-మున్సిపాలిటీలలో 80-వార్డులకు గానూ 191-కేంద్రాలు, జరుగనున్నాయని అన్నారు. ఇందులో 67-సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్ గుర్తించి ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల భద్రత అనేది సమష్టి బాధ్యతని విధుల్లో ఉన్న సిబ్బంది ప్రతి నిమిషం జిల్లావ్యాప్తంగా పోలీసుల కఠిన పర్యవేక్షణ కొనసాగుతుందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా 1000 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పూర్తి రక్షణతో పాటు 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) ను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.పోలింగ్ రోజు ఎన్నికల సరళి కై జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎలక్షన్ సెల్ ద్వారా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక, సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా బృందాలు, మొబైల్ పెట్రోలింగ్, చెక్‌పోస్టులు నిరంతరం పనిచేస్తున్నాయి, శాంతియుత ఎన్నికలు భద్రమైన ప్రజాస్వామ్యం లక్ష్యంగా పోలీసు సిబ్బంది రాత్రింబవళ్లు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఓటర్ల మనసు గెలిచి ఎన్నికల బరిలో గెలవాలి అన్నారు అంతేకానీ ఉచితాలు, బహుమతులు, డబ్బు మద్యం లాంటి వాటితో ఓటర్లను ప్రలోభాలకు గురిచెయొద్దని, అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడినా, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించి, 123 కేసులు నమోదు చేసి, 432- మందిని సత్ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎన్నికలను ప్రభావితం చేసే మద్యం అక్రమ రావాణాపై జిల్లాలో విలువైన 425 లీటర్ల మద్యం సీజ్ చేశాం అన్నారు.

# బి.యన్.రెడ్డి నగర్ డివిజన్‌లో 812.05 లక్షలతో అభివృద్ధి పనులు: శంకుస్థాపనలో కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



ఎల్బీనగర్, ఫిబ్రవరి 10 (నగర నిజం) బి.యన్.రెడ్డి నగర్ డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ?812.05 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించి నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా చేపట్టనున్న ముఖ్య అభివృద్ధి పనులు ఇవి:సచివాలయ నగర్ మరియు ఎన్జీవోస్ కాలనీలో 693.25 లక్షలతో ఉమెన్స్ థీమ్ పార్క్ అభివృద్ధి.ఎన్జీవోస్ కాలనీలో ?72.30 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం.రంగారెడ్డి కాలనీలో ?46.50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. డివిజన్ పరిధిలోని కాలనీల్లో మౌలిక వసతుల మెరుగుదల కోసం అవసరమైన నిధులు మంజూరు చేయించామని, త్వరలోనే అన్ని పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావుతో పాటు కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు సోమయాజులు, పంపన వెంకటేశ్వర్లు, సాంబశివరావు, కూర్మారావు, వర్ధిని, బసవయ్య, కాలనీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 12 వార్డు ఓటర్లంతా కారు గుర్తు పై ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించగలరు

- గెలిపించే బాధ్యత మీది - అభివృద్ధి చేసే బాధ్యత మాది
- అభ్యర్థి యాదమ్మ సత్యనారాయణ

వనపర్తి: జిల్లా నగర నిజం ఫిబ్రవరి 11 రాజానగరం 12వ వార్డు లో బిఆర్ఎస్ పార్టీ తరఫున పార్టీ కార్యకర్తలు కౌన్సిలర్ అభ్యర్థి యాదమ్మ కు అన్ని వర్గాల ప్రజల నుండి అపూర్వ స్పందన ఆధారణ స్పష్టంగా కనిపిస్తుంది గత ఎన్నికలలో గట్టి పోటీనిచ్చి స్వల్ప ఓట్లతో ఓటమి పాలైన ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రజలకు సేవా చేయాలనే లక్ష్యం తో నిత్యం ప్రజల మధ్యన ఉంటూ దశబ్దాల తరబడి పార్టీ కోసం పని చేస్తూ సామాన్య కార్యకర్త స్థాయి నుండి వచ్చిన వ్యక్తి కావడంతో ప్రజల మద్దతుతో కౌన్సిలర్ గా గెలుస్తానని ధీమా వ్యక్తం చేసారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా అనూహ్యంగా వార్డు అభివృద్ధి జరిగింది అని అమ్మ చెరువు మినీ ట్యాంక్ బండ్ అలుగు నిర్మాణం సీసీ రోడ్ల నిర్మాణంతో పాటుగా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ అర్హులకు వికలాంగుల వృధాప్య ఒంటరి మహిళ ఫించన్ మంజూరు అర్హులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు సంక్షేమ పథకాలను వార్డు ప్రజలందరికి ఎలాంటి పక్ష పాత వైఖరి లేకుండా ఇతర పార్టీ వారికీ సైతం ఇచ్చిన చరిత్ర బి ఆర్ ఎస్ పార్టీది అని వచ్చేది కెసిఆర్ ప్రభుత్వం కాబట్టి మిగిలిన కొన్ని పెండింగ్ పనులను పూర్తి చేయడానికి కౌన్సిలర్ గా అవకాశం ఇవ్వాలని వార్డు ప్రజలను కోరుతున్నాను ఎస్సి కాలనీ లో 11కె వి విద్యుత్ లైన్ మార్పు అన్ని కులాల వారికీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం ప్రభుత్వ స్థలలో పార్కుల ఏర్పాటు ఓపెన్ జిమ్ ఏర్పాటు వడ్డేవాడలో గుడి నిర్మాణం ఎస్సి కమ్యూనిటీ హాల్ ప్రహరీ నిర్మాణం రాజానగరం నుండి అచ్యుతపూర్ రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మాణం చెరువు కట్టల మధ్యలో బ్రిడ్జి నిర్మాణం చెరువులో మురుగు నీరు కలవకుండా శాశ్వత పరిష్కారం మిషన్ భగీరథ వాటర్ కోసం పబ్లిక్ నల్లాల ఏర్పాటు తో పాటు ప్రస్తుతం అధికారం అండతో ఫేక్ డాకుమెంట్స్ సృష్టించి ప్రభుత్వ స్థలాలు, రోడ్డులు కబ్జాలు సరుకులు అక్రమ రవాణా చేసిన వారి నుండి విముక్తి తదితర కార్యక్రమ అభివృద్ధి లో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ మీలో ఒకడిలా కులం చూసి కాదు గుణం చూసి ఓటు వేయాలని కోరుతున్నాను.

# పాన్ కూలింగ్ ఫ్రిడ్జ్ ఫర్ సేల్




**ఎల్బీనగర్/నగర నిజం: ఎల్బీనగర్ లో పాన్ కూలింగ్ ఫ్రిడ్జ్ అమ్మకానికి సిద్ధంగా ఉంది. 15 నెలల క్రితం ఓనర్ దాని కొనుగోలు చేయడం జరిగింది. మంచి కండిషన్ లో ఉంది అందులో వచ్చేసి కూల్ డ్రింక్స్, పాన్లు, తమలపాకులు, చాక్లెట్లు, బేకరి ఐటమ్స్, భద్రపరచుకోవచ్చు. దాని ధర కేవలం 24 వేలు మాత్రమే. నెగోషియబుల్ వర్తిస్తుంది. మరిన్ని వివరాల కొరకు 9885978672 నెంబర్ కు సంప్రదించండి.**

# 11 వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కరుణాకర్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించండి



కల్వకుర్తి/నగర నిజం : ఈనెల 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కల్వకుర్తి 5వ వార్డు తిమ్మరాసి పల్లి నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కరుణాకర్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించండి. మన ప్రభుత్వం మన ఎమ్మెల్యే, చైర్మన్ అభ్యర్థి ఉన్నారు కాబట్టి అన్న గెలిస్తే ఊరిలో రోడ్లు, బస్సు సౌకర్యాలు, మెరుగైన విద్య, వైద్యం, దేవాలయాల అభివృద్ధి, వృద్ధాప్య పింఛన్లు, వితంతు పింఛన్లు, రేషన్ కార్డులు అందుతాయి. గత ప్రభుత్వంలో అందని సంక్షేమ పథకాలన్నీ అన్న అందిస్తాడు. చిన్న పెద్ద తేడా లేకుండా కుల మతాలకతీతంగా అందరితో కలిసి వెళ్లే అన్నకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించండి. అన్న హైదరాబాద్ లో ఉంటాడు ఇక్కడ ఏమి అభివృద్ధి చేస్తాడని అనే అపోహను తొలగించండి. ఇక్కడే పుట్టి పెరిగిన అన్న ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయడానికే ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఊరి అభివృద్దే ధ్యేయంగా ఎన్నికల్లో అన్న పోటీ. పగలు రాత్రి అనే తేడా లేకుండా మీకు ఎలాంటి కష్టం వచ్చినా ఒక్క ఫోన్ చేసిన వెంటనే స్పందించి మీ సమస్యను పరిష్కరిస్తారు. అన్న గెలుపే మనకు సంతోషం, ఊరికి బలం. మన ఊరు మనిషి, ప్రజల మనిషి, అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి సంపత్ కర్ణాకర్ రెడ్డి అన్నకి ఓటు వేసి ఒక అవకాశాన్ని ఇవ్వండి.ం

# శివోహం" పాటలో నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా - తనికెళ్ల భరణి




మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మహాశివుడిని పూజిస్తూ రూపొందిన "శివోహం" పాట ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో ఘనంగా జరిగింది. ఈ పాటను రాధాకేశవ్ సమర్పణలో పొత్తపు కేశవరెడ్డి నిర్మించారు. దామురెడ్డి దర్శకత్వం వహించారు. యశోకృష్ణ సంగీతాన్ని అందించిన శివోహం పాటను ప్రసిద్ధ మలయాళ గాయకుడు మధు బాలకృష్ణన్ పాడారు. ఈ పాట తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో కీర్తన టీవీలో అందుబాటులో ఉండనుంది. శివోహం పాట ఆవిష్కరణ కార్యక్రమానికి శ్రీ జగద్గురు శంకరాచార్య పుష్పగిరి మహాసంస్థాన పీఠాదీశ్వరులు శ్రీశ్రీశ్రీ మదభినవోద్దండ విద్యాశంకర భారతీ మహాస్వామివారు, ప్రముఖ నటులు తనికెళ్ల భరణి, ప్రముఖ గీత రచయిత సుద్దాల అశోక్ తేజ, నటుడు గౌతమ్ రాజు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా

సంగీత దర్శకుడు యశోకృష్ణ మాట్లాడుతూ – మహాశివరాత్రి సందర్భంగా శివోహం పాటను విడుదల చేసుకోవడం సంతోషంగా ఉంది. ఈ పాటకు సంగీతాన్ని అందించే అదృష్టం నాకు దక్కింది. ఈ పాటకు సంగీతం చేసే అవకాశం ఇచ్చిన మా దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు చెబుతున్నాను. అన్నారు.

దర్శకుడు దామురెడ్డి మాట్లాడుతూ – శివోహం పాటను మీ అందరి ముందుకు తీసుకొస్తున్నాం. హిందీతో పాటు అన్ని ప్రధాన దక్షిణాది భాషల్లో రూపొందించాం. ఈ క్రమంలో నిర్మాత కేశవరెడ్డి గారు, నటులు తనికెళ్ల భరణి గారు ఎంతో సహకరించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని మరింత భక్తి పారవశ్యంతో జరుపుకునేలా మా శివోహం పాట ఉంటుంది. అన్నారు.

నిర్మాత పొత్తపు కేశవరెడ్డి మాట్లాడుతూ – శ్రీ జగద్గురు శంకరాచార్య పుష్పగిరి మహాసంస్థాన పీఠాదీశ్వరులు శ్రీశ్రీశ్రీ మదభినవోద్దండ విద్యాశంకర భారతీ మహాస్వామివారు సమక్షంలో మా శివోహం పాటను ఆవిష్కరించుకోవడం, ఈ కార్యక్రమానికి తనికెళ్ల భరణి గారు, సుద్దాల అశోక్ తేజ గారు అతిథులుగా రావడం సంతోషంగా ఉంది. భక్తి భావంతో పాటు ఒక గొప్ప సందేశాన్ని భక్తులకు ఇచ్చేలా శివోహంను నిర్మించాం. అన్నారు.

ప్రముఖ నటులు తనికెళ్ల భరణి మాట్లాడుతూ – నేను పాతికేళ్ల క్రితం ఆటగదరా శివ అనే పుస్తకం రాశాను. అప్పటి నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ మహాశివుడి గురించి కార్యక్రమం జరిగినా నన్ను అతిథిగా పిలుస్తున్నారు. శివోహం పాటలో నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. శివ భక్తితో లీనమై ఈ పాటలో నటించాను. ఈ పాటను ఈషా ఫౌండేషన్ ప్రాంగణంలో చిత్రీకరించే అవకాశం కలిగింది. ఈషా శైలజతో మాట్లాడి నేనే పర్మిషన్ ఇప్పించాను. ఈ పాటను వీలైనంత అద్భుతంగా తెరకెక్కించారు దర్శకుడు దామురెడ్డి. యశోకృష్ణ బాగా కంపోజ్ చేశారు. సామాన్య పదాలతో అద్భుతమైన పాట రాశారు సుద్దాల అశోక్ తేజ. జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకునేలా పాడారు మధు బాలకృష్ణన్. శివోహం పాట భక్తులందరినీ అలరించాలని కోరుకుంటున్నా. అన్నారు.

ప్రముఖ గీత రచయిత సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ – నాతో తొలి పాట రాయించిన వారు తనికెళ్ల భరణి. ఆయన ప్రోత్సాహం లేకుంటే నేను ఇండస్ట్రీకి రాకపోయేవాడిని. ఆయన సమక్షంలో, శంకరభారతి స్వామివారి సమక్షంలో శివోహం పాట ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉంది. ఈపాటను ఇంత మంది పెద్దల సమక్షంలో ఆవిష్కరించుకుంటాం అని నేను ఊహించలేదు. బ్రహ్మ కనిపించే తీరు వేరు, శ్రీవిష్ణువు కనిపించే తీరువేరు అయితే శివుడు కనిపించే తీరు నాకు ప్రత్యేకంగా అనిపిస్తుంటుంది. శివ రాజధాని కైలాసంలో అందరూ సమానమే. సమసమాజం ఉన్న చోటు అది. అక్కడ పాము ఉంటుంది, ఎలుకా ఉంటుంది. అయితే అవి గొడవలు పడవు. కలిసే ఉంటాయి. ఇలాంటి సమసమాజం మరే దేవుడి రాజధానిలోనూ ఉండవు. అర్ధనారీశ్వరుడిలా మనకు శివుడు ఎందుకు దర్శనమిస్తాడంటే భార్య భర్త ఎలా కలిసి ఉండాలో చెప్పేందుకు. ఇలాంటి గొప్ప సందేశం శివుడు మనకు అందిస్తాడు. ఈ పాట నేను రాసిన తర్వాత యశోకృష్ణ స్వరపర్చాడు. ఇలాంటి ఒక మంచి భక్తి గీతాన్ని మీరంతా విని ఆనందించాలని కోరుకుంటున్నా. అన్నారు.

శ్రీ జగద్గురు శంకరాచార్య పుష్పగిరి మహాసంస్థాన పీఠాదీశ్వరులు శ్రీశ్రీశ్రీ మదభినవోద్దండ విద్యాశంకర భారతీ మహాస్వామివారు మాట్లాడుతూ – శివోహం పాట మీ చేతుల మీదుగా జరగాలని తనికెళ్ల భరణి గారు నాకు ఫోన్ చేశారు. సోమవారం మా పీఠంలో అనేక అర్చన కార్యక్రమాలు ఉంటాయి. ఈ పాట కూడా శివుడి కోసమే రూపకల్పన చేసింది కాబట్టి నా దృష్టిలో రెండూ సమానమే అనుకున్నాం. అందరూ సమానమే అనే అద్వైత భావన కైలాసంలో ఉంటుంది. ప్రమదగణాలన్నీ శివుడిని పూజిస్తుంటాయి. శివోహం పేరుతో మహాశివరాత్రికి ఈ పాటను విడుదల చేయడం మనందరి అదృష్టం. అన్నారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ గీత రచయిత మౌనశ్రీ మల్లిక్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# మీర్‌పేట్ శ్రీ చైతన్య పాఠశాల14వ ఘనంగా వార్షికోత్సవ వేడుకలు





మీర్‌పేట్, సోమవారం, ఫిబ్రవరి (నగర నిజం) :మీర్‌పేట్ శ్రీ చైతన్య పాఠశాల 2026 సంవత్సరానికి సంబంధించిన 14వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం కర్మన్ఘాట్‌లోని వంగ అనంత రెడ్డి గార్డెన్స్‌లో ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలను, విభిన్న కళలను ప్రదర్శించి ప్రేక్షకుల నుంచి విశేష ప్రశంసలు అందుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎంఈఓ కృష్ణయ్య, సీఐ శంకర్ కుమార్, ఏజీఎం వెంకట్ రెడ్డి, ఆర్ఐ రవీందర్ రెడ్డి హాజరయ్యారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ముఖ్య అతిథులు కలిసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాఠశాల ఇస్తున్న ప్రాధాన్యత అభినందనీయమని అన్నారు. సీఐ శంకర్ కుమార్ సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏజీఎం వెంకట్ రెడ్డి శ్రీ చైతన్య పాఠశాల విద్యా విధానం గురించి వివరించి, చదువుతో పాటు కళలలో కూడా విద్యార్థులు రాణిస్తున్నారని ప్రశంసించారు. పాఠశాల ప్రిన్సిపల్ డి మహేష్ విద్యార్థుల అకడమిక్ విజయాలు, క్రీడా ప్రతిభ, సాంస్కృతిక సాధనలను వివరించారు. పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ సంవత్సరంలో సాధించిన అకడమిక్ విజయం, క్రీడా విజయాలపై వార్షిక నివేదికను చదివారు. దిల్సుఖ్ నగర్ పరిధిలోని వివిధ శాఖలకు చెందిన ప్రిన్సిపల్స్, డీన్లు, ఏవోలు కార్యక్రమానికి హాజరై అభినందనలు తెలిపారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అష్టాదశ పీఠాలు, క్షీరసాగర మథనం, నాన్న కూతురు భావోద్వేగ నాటిక, శ్రీ వెంకటేశ్వర కళ్యాణం, ఆర్మీ ఫార్మర్ కాన్సెప్ట్ వంటి ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రవీందర్ రెడ్డి, రవితేజ, ఏవో భాస్కర్, ప్రిన్సిపల్ డి మహేష్, కోఆర్డినేటర్ రఘువంశీ, అకడమిక్ డీన్ వేణుగోపాల్, ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ కామేశ్వరి, ప్రీ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ ప్రీతి, ఇన్‌చార్జీలు, హెచ్ ఓ డీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





